క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

ఇచ్చోడ: సిరిచెల్మ మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. సోమవారం సిరిచెల్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. జిల్లాలో అతిపురాతన ఆలయంలో సిరిచెల్మ మల్లికార్జున ఆలయం ఒక్కటన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానన్నారు. శ్రావణ మొదటి సోమవారం కావడంతో ఆలయంలో భక్తుల సందండి నెలకొంది. దూరప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి మొక్కలు తీర్చుకున్నారు.

నేడు బీజేపీ నాయకుల సమావేశం

ఇచ్చోడ: బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మంగళవారం మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం రానున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేరడిగొండ తహసీల్దార్‌గా కలీమ్


కలీమ్

నేరడిగొండ: మండల తహసీల్దార్‌గా ఎంఏ కలీమ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సంతోష్ రెడ్డి నిజామాబాద్ జిల్లా మెండోరకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిజామాబాద్ నుంచి నేరడిగొండ తహసీల్దార్‌గా కలీమ్ వచ్చారు. ఈసందర్భంగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నేరడిగొండ: పీఆర్టీయూ తెలంగాణ ఆదిలాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. సోమవారం మండలంలోని వాంకిడి గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కొర్టికల్(బి) గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాల, యాపల్‌గూడలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఆడె నూర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్, జిల్లా కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

వయనాడును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ఎదులాపురం: కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా విరాళాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా వయనాడులో కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది మరణించి, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, బండి దత్తాత్రి, మంజుల, అగ్గిమల్ల స్వామి, స్వామి, పొచ్చన్న, అన్నమొల్ల రూప, ప్రభుదాస్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బజార్‌హత్నూర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. సోమవారం మండలంలోని చింతలసాంగ్వి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు అంగన్‌వాడీలలో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుదీర్, మంజుల, గయబాయి, పార్వతి, ఏఎన్‌ఎంలు శ్రీదేవి, అర్చన, ఆశలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం చేస్తోందని, వాటి అమలు కోసం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉద్యమించేందుకు సిద్ధమైందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జగన్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. గద్దెనెక్కి ఏడు నెలలవుతున్నా హామీలకు దిక్కుమొక్కు లేదన్నారు. నాయకులు కోడిప సురేశ్, బుచ్చిరాం, ఉమ్రే నితిన్, రేణుక, సావిత్ర పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

బోథ్: కేరళలోని వయనాడ్ బాధితులకు సాయం అందించేందుకు సొనాల గ్రామంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు సోమవారం వ్యాపారుల వద్ద విరాళాలు సేకరించారు. ఆపత్కాల పరిస్థితుల్లో బాధితులకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలన్నారు. విద్యార్థులకు సేవాభావం, మానవతా విలువలు పెంపొందించే ఉద్దేశంతో విరాళాల సేకరణ నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, ఉపాధ్యాయులు అవినాష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరూరా స్వచ్ఛదనం.. పచ్చదనం



ఉట్నూర్‌రూరల్: పులిమడుగులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


నేరడిగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, అధికారులు


బోథ్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించి పర్యావరణంపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. నేరడిగొండ, ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డీఐఈవో రవీందర్ మొక్కలు నాటారు. నార్నూర్ సీహెచ్‌సీ ఆవరణంలో డీఆర్‌డీవో సాయన్న మొక్కలు నాటారు. బేల గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత ప్రారంభించారు.

– సాక్షి, నెట్‌వర్క్


ఇచ్చోడ: మొక్క నాటుతున్న డీఐఈవో రవీందర్


బేల: ర్యాలీలో పాల్గొన్న డీపీవో శ్రీలత


నార్నూర్: మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో సాయన్న


బోథ్: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్

ఘనంగా కంది శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న కంది శ్రీనివాసరెడ్డి


విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న కంది దంపతులు

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కైలాస్‌నగర్‌లోని తన నివాసం నుంచి క్యాంపు కార్యాలయమైన ప్రజాసేవభవన్‌కు గుస్సాడీనృత్యాలు, డప్పుచప్పుళ్ల నడుమ ఓపెన్‌టాప్ జీపులో చేరుకున్నారు. భారీ జనసందోహం నడుమ తన సతీమణి సాయి మౌనరెడ్డి, కూతురు అరికతో కలిసి కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలను తెలిపారు. అంతకు ముందు మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. 101 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పట్టణంలోని రణదీవేనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, ఆదిత్యనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కలాల్ శ్రీనివాస్, గిమ్మ సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలోనూ రాణించాలి


పరుగు పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

ఆదిలాబాద్: జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా(టి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని మా రుమూల గ్రామాల్లోనూ ఎంతో నైపుణ్యం గల క్రీడాకారులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం పండరినాథ్, పీడీ రాజేశ్ తదితరులు ఉన్నారు.

జ్యోతి ఏర్పాటు చేయడం అభినందనీయం


పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు: పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీశబరి మాత అఖండ జ్యోతిని ఏర్పాటు చేయడం అభినందనీయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం మండలంలోని అర్లి గ్రామంలో 24 సంవత్సరాలుగా అఖండ జ్యోతి కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహిస్తున్న ఈసందర్భంగా వారి శబరి మాత పల్లకి ఊరేగింపులో పాల్గొని మాట్లాడారు. అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి అడే గజేందర్, మాజీ జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, తోట వెంకటేశ్, ప్రకాష్, కిరణ్, అభిరామ్ రెడ్డి, రమాకాంత్, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల అధికారులతో మొక్కలు నాటారు. ఈనెల 9 వరకు స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించి, ప్రజలు అవగాహన కల్పించాలన్నారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయన్న, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, మాజీ జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, గోపాల్‌సింగ్, ముఖడే ఉత్తం, ఈవో సంజీవ్‌రావు, ఏపీవో శ్రీనివాస్, మెస్రం నాగ్‌నాథ్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం


నిరసన తెలుపుతున్న నాయకులు

ఇంద్రవెల్లి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయంతో ఎస్సీల వర్గీకరణ చేయాలని కంకణం కట్టుకుందన్నారు. ఈనెల 8 నుంచి 10 వరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వాగ్మారే కామరాజ్, పరత్‌వాగ్ దత్త, మస్కే రాజురవ్దన్, మోరే దిలీప్ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును పునః పరిశీలించాలి

కైలాస్‌నగర్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించాలని మాల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, మాల కులస్తులు పాల్గొన్నారు.

బిర్దుగోండ్ తోటి సేవా సంఘం ఎన్నిక


మాట్లాడుతున్న నాయకులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో సోమవారం జిల్లా బిర్దుగోండ్ తోటి సేవా సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నైతం శేఖర్, ఉపాధ్యక్షుడు నైతం కిషన్, ప్రధాన కార్యదర్శిగా పెందుర్ జగన్నాథ్, గౌరవ అధ్యక్షుడిగా కాత్లే సుంగు, సంస్కృతిక కార్యదర్శిగా కురుసెంగా ప్రవీణ్, మహిళా కార్యదర్శిగా పెందూర్ మీరాబాయి, కోశాధికారిగా చాకాటి పవన్ కుమార్, మెస్రం శంకర్, సలహాదారులుగా పెందర్ ఆనంద్‌రావు, నైతం రమేశ్‌లను ఎన్నుకున్నారు.

అంధకారంలో గ్రామాలు

- సబ్‌స్టేషన్‌లో కాలిపోయిన మెయిన్ పీసీఆర్
- 16 గంటల తరువాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ


కాలిపోయిన పీసీఆర్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఈ యశ్వంత్ రావ్ చౌహాన్

జైనథ్: మండల కేంద్రంతో పాటు అడ, ముక్తాపూర్ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం 4గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు కరెంట్ సరఫరా లేకుండా పోయింది. దాదాపు 16 గంటల పాటు కరెంట్ లేక గ్రామస్తులు, వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లోని మెయిన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో పీసీఆర్ కాలిపోవడంతో మూడు గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోయింది. అసలే వర్షాకాలం కావడం, రాత్రంతా కరెంట్ లేక పోవడంతో ప్రజలు నరకయాతన పడ్డారు.

అప్రమత్తమైన అధికారులు..

జైనథ్ సబ్‌స్టేషన్‌లో పీసీఆర్ కాలిపోయిందని తెలియడంతో సోమవారం ఉదయం 8 గంటలకు ఎస్‌ఈ యశ్వంత్ రావ్ చౌహాన్, ఏడీ శ్రవణ్, ఇతర అధికారులతో కలిసి జైనథ్‌కు చేరుకున్నారు. కాలిపోయిన పీసీఆర్‌ను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. జైనథ్, అడ, ముక్తాపూర్ గ్రామాలకు వెంటనే ఆనంద్‌పూర్, కూర ఫీడర్‌ల నుంచి విద్యుత్ సరఫరాను అందించాలని ఆదేశించారు. దీంతో స్థానిక సిబ్బంది హుటాహుటిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఇప్పట్లో కొత్త పీసీఆర్ లేనట్లే..

ట్రాన్స్‌ఫార్మర్‌లో కీలకంగా ఉండే పీసీఆర్ పూర్తిగా కాలిపోవడంతో అధికారులు తలలుపట్టుకుంటున్నారు. కొత్త పీసీఆర్ తెప్పించాలంటే కనీసం 15– 20 రోజులు పట్టే అవకాశం ఉండటంతో అప్పటి వరకు జైనథ్, అడ, ముక్తాపూర్ గ్రామాలకు పక్క ఫీడర్ల నుంచి విద్యుత్ సరఫరా చేయాల్సి రావడంతో ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. వీలైనంత త్వరగా కొత్త పీసీఆర్ తెప్పించి, కరెంట్ కష్టాలు తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

సిరికొండ: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. సోమవారం సుంకిడి గ్రామంలో స్వచ్ఛదనం.. పచ్చదనం ర్యాలీలో పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాంసి: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పచ్చదనం పెంపొందించాలని భీంపూర్ ప్రత్యేకాధికారి కిషన్ అన్నారు. భీంపూర్ మండల కేంద్రంలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. శ్రమదానం చేసి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి, వైద్యాధికారి నిఖిల్‌రాజ్, ఏపీఎం ప్రసాద్, ఏపీవో సంగీత, పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయండి


కరపత్రం ఆవిష్కరిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివాసీ నాయకులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. కొమురంభీం కాలనీ నుంచి న్యూ హౌజింగ్‌బోర్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గెడం గణేష్, మనోజ్, రాజు, రేణుకబాయి పాల్గొన్నారు.

సిరికొండ: ఈనెల 9న మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తుడుందెబ్బ అధ్యక్షుడు కుంరం యాదవ్‌రావు అన్నారు. ఈసందర్భంగా తుడుందెబ్బ నాయకులు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ పెద్దలు తీర్మానం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయంలో సమావేశమై ఆదివాసీ దినోత్సవం నిర్వహణపై ఆదివాసీ పెద్దలు, సంఘాల నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు సిడాం భీంరావ్, మెస్రం వెంకట్‌రావ్, ఆర్క ఖమ్ము, కనక తుకారం, మెస్రం నాగ్‌నాథ్, కొట్నాక్ భారిక్‌రావ్, కనక హనుమంత్‌రావ్, కినక జుగాదిరావ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

లా సెక్రెటరీని కలిసిన ఏజీపీ

బోథ్: హైదరాబాద్‌లోని సచివాలయంలో లా సెక్రెటరీ తిరుపతిని బోథ్ జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ పంద్రం శంకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించారు. కోర్టు భవన నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

యువతి పెళ్లికి ఆర్థిక సాయం

ఉట్నూర్‌రూరల్: కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన యువతి సీపతి భవాని పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు టీపీసీసీ పరధాన కార్యదర్శి సత్తు మల్లేశ్ తనవంతుగా అందించారు. డబ్బును సోమవారం ఎమ్మెల్యే అనుచరులు కుటుంబసభ్యులకు అందచేశారు. మండలంలోని లక్కారం జెడ్పీ పాఠశాల అధ్యాపకులు రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు.

ఏఈఈ పోస్టుకు ఎంపిక

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని బ్రాహ్మణవాడ కాలనీకి చెందిన హరిదాస్ విద్యాసాగర్–సురిత దంపతుల కుమారుడు శివప్రసాద్ మిషన్ భగీరథ ఏఈఈ పోస్టుకు ఎంపికయ్యాడు. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు. కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సామల సదాశివ వర్ధంతిని విజయవంతం చేయాలి

ఆదిలాబాద్: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సామల సదాశివ 13వ వర్ధంతిని 7న జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఆర్ట్స్ అండ్ లిటరరీ ఫోరం ఆదిలాబాద్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, కళాకారులు, మేధావులు హాజరు కావాలన్నారు.

కనీస వసతులు కల్పించండి

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలో వైటీసీలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలలో కనీస వసతులు కల్పించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కోరారు. విద్యుత్, నీటి వసతి, రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ఇబ్బందికి గురవుతున్నట్లు అధ్యాపకులు మధు, అనిత, సరితరాణి, మురళి, విజయ్, దయకర్, నర్సయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఆయూష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్ధాప్య వైద్య శిబిరానికి రిటైర్డ్ ఉద్యోగులు తరలివచ్చారు. మెడికల్ ఆఫీసర్ ఫరీదా బేగం, జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రీతం రాథోడ్‌లు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

నేటి నుంచి హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం నుంచి హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 6.45 నిమిషాలకు ప్రారంభమవుతుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

థంబ్ సిస్టమ్‌ను వెనక్కి తీసుకోవాలి

ఎదులాపురం: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ కార్డు అందించడంలో తీసుకొచ్చిన థంబ్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన నిర్మాణ రంగ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డులు తీసుకున్నప్పటికీ రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ సోమవారం


శివాలయంలో భక్తుల తాకిడి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శ్రావణ సోమవారాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఆలయాల్లో వేద పండితులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి, దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసంలో తొలి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆ పరమేశ్వరున్ని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఆయా ఆలయ కమిటీల సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899